# విజేత...

# మరియు ఇంకను

# ఛాంపియన్!

## చదువుటకు నియమించినవి #30

VII. ప్రభువు పరిచర్యలో చివరి వారం (కొనసాగింది).

E. మంగళవారం: "ప్రశ్నల మహా దినం" (కొనసాగింది).

3. ప్రశ్నల వరుస (జోరు) (కొనసాగింది):

బి. సద్దూకయ్యులు పునరుత్థానాన్ని గూర్చి అడిగారు (మత్తయి 22:23-33; మార్కు 12:18-27; లూకా 20:27-39).

సి. ధర్మశాస్త్రోపదేశకుడు ప్రధానమైన ఆజ్ఞను గూర్చి ప్రశ్నించాడు (మత్తయి 22:34-40; మార్కు 12:28-34; లూకా 20:40).

డి. యేసు "క్రీస్తును" గూర్చి ప్రశ్నిస్తారు (మత్తయి 22:41-46; మార్కు 12:35-37; లూకా 20:41-44).[1]

4. క్రీస్తు శాస్త్రులను పరిసయ్యులను నిందించారు (మత్తయి 23:1-39; మార్కు 12:38-40; లూకా 20:45-47).[2]

## పరిచయం

దుష్టులైన హంతకులు నిన్ను చుట్టుముట్టారు. వారిలో ఒకడు ఆతురతగా ముందుకు వచ్చి అతడు తన పెదవులను కీడుచేసే చిరునగవుగా తిప్పాడు. నీవు నీ ప్రాణం కొరకు పోరాడుతున్నావు. అతని ఓడించగలిగావు అయితే నీవు ఊపిరి సలుపుకునేలోగా, మరొకడు అతని స్థానాన్ని తీసికున్నాడు. ఈ క్రమం మరలా మరలా సంభవించింది. రొప్పుకొంటూ, "యిలా పైబడే వైరులకు అంతం లేదా?" అని నీవు అనుకుంటున్నావు. కట్టు కథలోని ఈ దృశ్యానికిని, క్రీస్తు పరిచర్యలోని చివరివారపు మంగళవారం జరిగిన సంభవాలకును సమాంతరపు పోలిక ఉంది. తన శత్రువులచే చుట్టబడి, క్రీస్తు మానక ఢీకొన్నారు. దాడి చేసే ఒక గుంపును ఓడించిన వెంటనే, మరొక గుంపు వారి స్థానంలోనికి వస్తున్నారు. గుద్దులతోనో, కత్తులతోనో గాక, మాటలతో ప్రభువును వారు కొడుతున్నారు. అయితే వారి దాడి మాత్రం మరణాంతకమైనది.

మన గతపాఠంలో, ప్రభువు అధికారం సవాలు చేయబడినట్టు మనం చూచాం.

పన్ను చెల్లించు విషయంలో ఆయన జవాబును మనం విన్నాం. వారిలో ఎవరూ జవాబు చెప్పలేని ప్రశ్నతో ప్రభువు అడ్డు కట్ట వేసే వరకు అది కొనసాగింది. దానితో ప్రభువు సహించలేని మాటల దెబ్బల పరంపరతో కొట్టారు. బాక్సింగ్ ఛాంపియన్ బోటు గెలుచుకున్నప్పుడు, బాక్సర్ చేతిని పైకి ఎత్తి – "విజేత ... యింకను ఛాంపియన్" అంటూ కేక వేస్తాడు రిఫరీ!

## పునరుత్థానపు సంఘర్షణ (మత్తయి 22:23-33; మార్కు 12:18-27; లూకా 20:27-39)

### ప్రశ్న

క్రీస్తు పరిసయ్యులను హేరోదీయులను నోరు మూయించిన తరువాత (మత్తయి 22:15–22), "కొందరు సద్దూకయ్యులు ఆయన యొద్దకు వచ్చారు" (మార్కు 12:18ఎ).[3] "పునరుత్థానము లేదని చెప్పెడి వారుగా తమ్మును తాము గుర్తించుకొన్నారు" (మార్కు 12:18ఎ). ఆత్మ సంబంధమైన లోకాన్ని, పునరుత్థానము, దేవదూతలతో సహా ప్రతిదాన్ని వారు లేదంటారు (అపొ. 23:8 చూడు). ఈ సందేహవాదులు యేసును సమీపించి, "ఆయనను ప్రశ్నింపనారంభించారు" (మార్కు 12:18బి).

తన ఆ గర్భ శత్రువులైన పరిసయ్యులు క్రీస్తువారి చేత కలవరపెట్టబడిన సమాచారాన్ని బట్టి సద్దూకయ్యులు ఆనందించారంటే సందేహం లేదు. అయితే, ఆయన జవాబు చెప్పలేని ప్రశ్న ఒకటి వారికున్నట్టు వారు తలంచారు. పునరుత్థానం విషయంలో పరిసయ్యులతో వారికి ఏర్పడే వివాదంలో వారు దానిని వారికి అనుకూలంగా ఉపయోగించుకొనియుంటారు.[4] ఈ ప్రశ్న ఒక ఊహాత్మకమైన ఉదాహరణతో వారు పరిచయం చేశారు:

> బోధకుడా, తన భార్య బ్రదికియుండగా ఒకడు పిల్లలు లేక చనిపోయినయెడల వాని సహోదరుడు వాని భార్యను పెండ్లి చేసికొని తన సహోదరునికి సంతానము కలుగజేయవలెనని మోషే మాకు వ్రాసియిచ్చెను. ఏడుగురు సహోదరులుండిరి. మొదటివాడు ఒక స్త్రీని పెండ్లి చేసికొని సంతానము లేక చనిపోయెను. గనుక రెండవవాడు ఆమెను పెండ్లి చేసికొనెను, వాడును సంతానము లేక చనిపోయెను; అటువలెనే మూడవవాడును చనిపోయెను. ఇట్లు ఏడుగురును సంతానము లేకయే చనిపోయిరి. అందరివెనుక ఆ స్త్రీయు చనిపోయెను. పునరుత్థానమందు వారిలో ఎవనికి ఆమె భార్యగా ఉండును? ఆమె ఆ యేడుగురికి భార్యగా ఉండెను గదా అని అడిగిరి (మార్కు 12:19–23).

ఈ ఉదాహరణను, ప్రశ్నను మనం అర్థం చేసికోవాలంటే, యిది ఏ చట్టం మీద ఆధార పడియుందో ఆ ధర్మశాస్త్రాన్ని గూర్చి కొంత మనం గ్రహించవలసి యుంది. ఈ

"చట్టం" ద్వితీయో. 25:5-10లో ఉంది.[5] వివాహితుడు సంతానంలేకుండా చనిపోతే, అతని సహోదరుడు (దగ్గర బంధువు) ఆ విధవను పెండ్లి చేసికొని చనిపోయిన సహోదరునికి చట్టపరమైన వారసుని కనాలి. కుటుంబాలను భద్రపరచి భూమికి సంబంధించిన ఆస్తిని కుటుంబ పరిధిలో నిలపడం దీని ఉద్దేశమైయుంది.

క్రీస్తు ప్రభువు అవతరించేవరకు కొనసాగిందో లేదో మనకు తెలియదు.[6] అయినా అది యింకను ధర్మశాస్త్రంలో భాగమైయుంది. సద్దూకయ్యులు అవుట్‌లైన్ చేసిన సంఘటనల వరస జరుగనవకాశం లేనిది, కాని అసాధ్యమయ్యింది కాదు. "ఆమె వారిలో ఎవనికి భార్యగా ఉండును" అని వారు అడిగినప్పుడు, వారు మురిసిపోయి ఉండవచ్చు. పునరుత్థానమనేదే ఉంటే, వారు వర్ణించిన వివాహ బంధాన్ని సరిగా వివరించగలగడం అసాధ్యమనేది వారి ఆలోచన.

**జవాబు**

సద్దూకయ్యుల చిక్కు ప్రశ్నతో పరిసయ్యులు బిత్తరపోయి ఉండవచ్చు, కాని క్రీస్తు ప్రభువు కాలేదు. "లేఖనములనుగాని దేవుని శక్తినిగాని ఎరుగక మీరు పొరబడుచున్నారు" అని ప్రభువు మొదటిగా వారికి సూచించారు (మత్తయి 22:29). సద్దూకయ్యులు వేటిమీదనైన ప్రమాణాలుగా ఉన్నట్టు వారు ఊహించితే, అవి దేవుడు మరియు దేవుని వాక్యము అనే రెండు అంశాలమీదనే. "ఆ రెండింటి విషయంలోను మీరు విషయ పరిజ్ఞానములేనివారై యున్నారన్నట్టు క్రీస్తు మొదటిగా సూచించారు!"[7]

వారి వాదము తప్పుడు ఊహలమీద ఆధారపడియున్నందున వారి [అవివేకము] అజ్ఞానము విదితమైయుంది. వారి తప్పుడు ఊహల్లో ఒకటేమంటే - సమాధి దాటి జీవితం కొనసాగాలంటే, భూ సంబంధమైన ఆధారంమీదనే కొనసాగాలి అనేది. అది వాస్తవం కాదని క్రీస్తు ప్రభువు వారికి తెలియజేశారు:

> ఈ లోకపు జనులు పెండ్లి చేసికొందురు, పెండ్లికియ్యబడుదురు గాని పరమున మృతులు పునరుత్థానమును పొందుటకు యోగ్యులని యెంచబడినవారు పెండ్లి చేసికొనరు, పెండ్లికియ్యబడరు. వారు పునరుత్థానములో పాలివారైయుండి, దేవదూత సమానులును దేవుని కుమారులునై యుందురు గనుక వారికను చావనేరరు (లూకా 20:34-36).[8]

వివాహబంధాలను మరణం రద్దుచేస్తుంది (రోమా 7:2). పైగా, మనం శరీర సంబంధమైనవి కాక, ఆత్మ సంబంధమైన దేహాలతో లేపబడతాం (1 కొరింథీ. 15:42-44); శరీర సంబంధమైన వాంఛలు శాశ్వతంగా తొలిగిపోతాయి.[9]

వారి రెండవ తప్పుడు ఊహలో కూడా సద్దూకయ్యుల అవివేకము బయలు పరచబడింది: జనులకు అమర్త్యమైన ఆత్మలేదని వారు తలంచుతారు. "చనిపోయినవాడు ఉనికిలో లేకుండా పోయాడని వారు నమ్ముతారు."[10] వారి ఊహ వెనుకనున్న తప్పు భావాన్ని బయట పెట్టడానికి గాను ప్రభువు యిలా అన్నారు:

> వారు లేచెదరని మృతులను గూర్చిన సంగతి మోషే గ్రంథమందలి పొదను గురించిన భాగములో మీరు చదువలేదా? ఆ భాగములో దేవుడు – నేను అబ్రాహాము దేవుడను ఇస్సాకు దేవుడను యాకోబు దేవుడనని అతనితో చెప్పెను. ఆయన సజీవుల దేవుడు గాని మృతుల దేవుడు కాడు (మార్కు 12:26, 27ఎ).

ఈ కొటేషన్ నిర్గమ. 3:6 నుండి తీయబడింది. (సద్దూకయ్యులచే అంగీకరింపబడిన అయిదు పాతనిబంధన పుస్తకాలలో నిర్గమకాండం ఒకటి.[11]) ఆ లేఖన భాగంలో "నేను అబ్రాహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, యాకోబు దేవుడనని" దేవుడైన యెహోవా సెలవిచ్చారు. నిర్గమ. 3:6లోని మాటలు పలికే సమయానికి అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులు చనిపోయి వందల సంవత్సరాలు గతించిపోయాయి. సద్దూకయ్యుల ప్రకారం "చనిపోయినవాడు ఏమిలేని స్థితికి అంతర్ధానమయ్యాడు".[12] వారి స్థితియే సరియైనదై యుంటే, "ఏమిలేని స్థితికి నేను దేవుడనైయున్నానని లెక్కకు వచ్చేది."

"ఉనికిలో లేనివారికి నేను దేవుడనైయున్నా"నని దేవుడు చెప్పియుండడనేది ప్రభువు వారి పాయింటు. ఆయన వాదము సిలోజిజం రూపంలో వ్యక్తపరచవచ్చు:[13]

- ప్రధాన ప్రతిపాదన: దేవుడు సజీవుల దేవుడు, గాని మృతుల దేవుడు కాడు.
- సామాన్య ప్రతిపాదన: "నేను [వర్తమానకాలంలో[14]] అబ్రాహాము, ఇస్సాకు, యాకోబుల" దేవుడనని చెప్పెను.
- తీర్మానం: గనుక, వారు మృతిచెందినను అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులు యింకను సజీవులై యున్నట్టే (యుండవలసిందే).

పునరుత్థానాన్ని గూర్చిన ప్రశ్నను ప్రభువు ప్రత్యక్షంగా గాక పరోక్షంగా సంధించారు. సద్దూకయ్యులు నిరాకరించిన పునరుత్థానపు మూలానికి ఆయన వెళ్లారు. చనిపోయిన వారు యింకను సజీవులుగా ఉన్నట్టు వారు నమ్మలేదు గనుక పునరుత్థానాన్ని వారు నమ్మకయున్నారు. ఆ ప్రతిపాదన తప్పని ప్రభువు రుజువుచేశారు. "కావున మీరు బహుగా పొరపడుచున్నారని" వారితో చెప్పినప్పుడు, ఆయన తల ఆడించియుండవచ్చు (మార్కు 12:27బి).

"జనులది విని ఆయన బోధ కాశ్చర్యపడిరి" (మత్తయి 22:23). దిగ్భ్రమగొలిపే సద్దూకయ్యుల ప్రశ్నకు జవాబు జనులు అంతవరకు ఎన్నడు వినిందిలేదు. వింటున్న శాస్త్రులు సహితం ఒప్పింపబడ్డారు "గనుక శాస్త్రులలో కొందరు – బోధకుడా, నీవు యుక్తముగా చెప్పితివనిరి" (లూకా 20:39 మార్కు 12:32ను కూడా చూడు). సద్దూకయ్యులు ఈ తంత్రపు ప్రశ్నను పరిసయ్యుల మీద ప్రయోగింపకుండునట్లు వారు ఆ జవాబును జాగ్రత్తగా గమనించి యుంటారు!

## ఆజ్ఞను గూర్చిన చిన్న పోరు

## (మత్తయి 22:34-40; మార్కు 12:28-34; లూకా 20:40)

సద్దూకయ్యులు చర్చనుండి వైదొలగారు. కాని ఓటమిని అంగీకరించడానికి

పరిసయ్యులు యింకను సిద్ధపడలేదు. "ఆయన సద్దూకయ్యుల నోరుమూయించెనని పరిసయ్యులు విని కూడివచ్చిరి" (మత్తయి 22:34). తమలో తాము చర్చించుకున్న మీదట వారు తమ ఛాంపియన్ను ఎలా లోనికి దింపినట్టున్నారు (మత్తయి 22:35),[15] అతడు లేఖనములను బాగుగా ఎరిగిన ధర్మశాస్త్రోపదేశకుడు గతంలోనేమో వారు తమ శిష్యులను [క్రొత్తగా చేరిన యువకులను] పంపారు ఈ సారైతే;[16] బహుగా అనుభవ శాలియైన వానిని రంగంలో దింపారు.

పరిసయ్యులు ప్రభువును చుట్టుముట్టగా,[17] "వారిలో ఒకడు ధర్మశాస్త్రోపదేశకుడు ఆయనను శోధించుచు–బోధకుడా, ధర్మశాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ ఏదని అడిగెను" (మత్తయి 22:35, 36). యూదా మత బోధకుల మధ్య యింతకంటె తీక్షణంగా చర్చించిన ప్రశ్న ఏదీ లేదు.[18] 365 వ్యతిరేకార్థపు, 248 అనుకూలార్థపు ఆజ్ఞలను రబ్బీలు మోషే ధర్మశాస్త్రంలో గుర్తించారు [లెక్కించారు]. ఈ 613 ఆజ్ఞలను అనుసరించడం అసాధ్యం కాకపోయినా, కష్టమైనందున, "భారమైన" (ఎక్కువ ప్రధానమైనవి "తేలికైనవి" (తక్కువ ప్రాముఖ్యమైనవి) అంటూ రెండు గ్రూపుల క్రింద వాటిని విడగొట్టారు. వారి తీక్షణ వాదన వాటన్నిటిలో అత్యంత ప్రాముఖ్యమైన "మిక్కిలి భారమైన" ఆజ్ఞ ఏది అనేది తీక్షణంగా ఉండేది.

గతంలో, మరొక ధర్మశాస్త్రోపదేశకునిచే ప్రభువు ప్రశ్నింపబడినప్పుడు,[19] ద్వితీయో. 6:5; లేవీ. 19:18లతో ధర్మశాస్త్రమంతయు సంగ్రహము చేయబడవచ్చునన్న తీర్మానంతో ఆయన సమ్మతించారు: దేవుని ప్రేమించు, నీ పొరుగువానిని ప్రేమించు (లూకా 10:25–28). అదే రిఫరెన్సులను క్రీస్తువారు ఈ సందర్భంలో కోట్ చేశారు:[20]

> అందుకు యేసు – ప్రధానమైనది ఏదనగా – ఓ ఇశ్రాయేలూ, వినుము: మన దేవుడైన ప్రభువు అద్వితీయ ప్రభువు. నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణవివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింప వలెననునది[21] ప్రధానమైన ఆజ్ఞ. రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెననునది[22] రెండవ ఆజ్ఞ; వీటికంటే ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదని అతనితో చెప్పెను (మార్కు 12:29–31).

ద్వితీయో. 6:5 పది ఆజ్ఞలలో తొలి నాలుగు ఆజ్ఞలను, లేవీ. 19:18 మిగిలిన ఆరు ఆజ్ఞలను సంగ్రహంచేసినట్టు యూదా మత బోధకులలో అనేకులు అంగీకరించారు.[23] ద్వితీయో. 6:5కును, లేవీ. 19:18కిని ఒకడు విధేయుడైతే, అతడు పది ఆజ్ఞలను అనుసరించినట్టును, – ఒకడు పది ఆజ్ఞలను అనుసరించాడంటే, ధర్మశాస్త్రమంతటిని అతడు ఆచరించుతాడని వారు తలంచారు.

క్రీస్తువారి గత జవాబుతో తమ ప్రతినిధి ఒప్పింపబడినట్టు పరిసయ్యులకు నిజంగా తెలియదు (మార్కు 12:28).[24] ఇప్పుడు అతడు ప్రభువువారి తాజా జవాబుతో ఏకీభవిస్తున్నట్టు[25] అతడు వ్యక్త పరచాడు:

> ఆ శాస్త్రి – బోధకుడా, బాగుగా చెప్పితివి: ఆయన అద్వితీయుడనియు ఆయన తప్ప వేరొకడు లేడనియు నీవు చెప్పిన మాట సత్యమే, పూర్ణహృదయముతోను, పూర్ణవివేకముతోను, పూర్ణబలముతోను, ఆయనను ప్రేమించుటయు, ఒకడు తన్నువలె తన పొరుగువానిని ప్రేమించుటయు సర్వాంగహోమములన్నిటి కంటెను బలుల కంటెను అధికమని ఆయనతో చెప్పెను (మార్కు 12:32, 33).

అనేకమంది పరిసయ్యులలో లేని స్పష్టముగా తెలియజేసే యథార్థత ఈ శాస్త్రియందు ప్రభువు చూచి "–నీవు దేవుని రాజ్యమునకు దూరముగా లేవని అతనితో చెప్పెను" (మార్కు 12:34ఎ). స్పష్టంగా తెలిపే తన మనస్సును ఆ శాస్త్రి క్రీస్తు కొనసాగించిన బోధయందు నిలుపుకున్నాడా? "దూరముగలేని" అతని స్థితిని పెంతెకొస్తు దినంవరకు నిలుపుకొని సంఘ/రాజ్యములోనికి అతడు రాగలిగాడా (అపొ. 2:38, 41, 47)? మనకు తెలియదు, గాని అతనికి ఆ అవకాశం యివ్వబడింది.

బహిరంగ సభలో ప్రభువును అడిగిన చివరి ప్రశ్న ప్రధానమైన ఆజ్ఞను గూర్చినది. మార్కు యిలా రాశాడు: "ఆ తరువాత ఎవడును ఆయనను ఏ ప్రశ్నయు అడుగ తెగింపలేదు" (మార్కు 12:34బి; మత్తయి 22:46 చూడు). లూకా, "తరువాత వారాయనను మరేమియు అడుగ తెగింపలేదు" (లూకా 20:40) అని దీనికి చేర్చాడు. ఒక విధంగా, ఆయన శత్రువులు అవమానం పొందుటతో విసుగుచెందారు. మరోవైపు, ప్రశ్న – జవాబులనే ఈ యుద్ధం తాము ఉద్దేశించినవాటికి వ్యతిరేకమైన ఫలితాలనిస్తుంది. ప్రజల దృష్టిలో ఆయన తేలికచేయబడడానికి బదులు, ఆయన ప్రత్యుత్తరాలు జనులను మంత్ర ముగ్ధులనుగా చేస్తున్నాయి (మత్తయి 22:33; మార్కు 12:37 చూడు).

## మెస్సీయను గూర్చిన సంఘర్షణ (మత్తయి 22:41-46; మార్కు 12:35-37; లూకా 20:41-44)

క్రీస్తు శత్రువుల ప్రశ్నలు ముగిసాయి. అయితే ఆయన ఆగలేదు. చుట్టు గూమికూడినట్టున్న పరిసయ్యులవైపుకు (మత్తయి 22:41),[26] ఆయన తిరిగి, "క్రీస్తును గూర్చి మీకేమి తోచుచున్నది? ఆయన ఎవని కుమారుడని అడిగెను" (మత్తయి 22:42ఎ).

"క్రీస్తు" అనే పదం చెవిని బడగానే, మనకులా పరిసయ్యులు "యేసు" అని తలంచరు. శతాబ్దాలకు ముందు దేవుడు వాగ్దానం చేసిన మెస్సీయ అని వారు తలంచుతారు. పైపైన చూస్తే, ప్రభువు అడిగిన ప్రశ్నకు బదులివ్వడం తేలికన్నట్టు కన్పిస్తుంది. మెస్సీయ (క్రీస్తు) దావీదు సంతానమైయుంటాడనే ఒక ఒప్పందం యూదా మత పండితుల మధ్య ఉంది (2 సమూ. 7:12, 13; కీర్తన 89:3; 132:11; యెషయా 9:7; 11:1, 2; యిర్మీయా 23:5).[27] అందువలన; "దావీదు కుమారుడు" అని వారు బదులిచ్చారు (మత్తయి 22:42బి). వారి జవాబు తప్పుకాదు, గాని అది అసంపూర్ణమైనది. మెస్సీయ దావీదు కుమారుడని లేఖనాలు బోధించాయి, కాని ఇంకా ఎక్కువ ఆ అంశం మీద

బోధించాయి. పరిసయ్యులకు మెస్సీయను గూర్చిన గ్రహింపు విపులం కావలసి ఉంది.

మొదటి ప్రశ్న వెంట ప్రభువు రెండవ ప్రశ్ననుకూడా జోడించారు. "అలాగైతే - నేను నీ శత్రువులను నీ పాదముల క్రింద ఉంచువరకు నీవు నా కుడి పార్శ్వమున కూర్చుండుమని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను - అని దావీదు ఆయనను ప్రభువని **ఆత్మ**వలన[28] ఏల చెప్పుచున్నాడు?" (మత్తయి 22:43, 44). ఈ కొటేషన్ కీర్తన 110:1లోనిది. "దీనిని యూదులు మెస్సీయను గూర్చిన ప్రవచనమని సాధారణంగా భావించేవారు."[29] "ప్రభువు" అని ఆ వచనంలో తొలిగావించిన ప్రభువు, తండ్రియైన దేవుడు.[30] రెండవ ప్రభువు మెస్సీయ అని యూదులు నమ్మేవారు.

క్రీస్తు యేసు వారిని యిలా ప్రశ్నించారు: "దావీదు ఆయనను ప్రభువు అని చెప్పినయెడల, ఆయన ఏలాగు అతనికి కుమారుడగును?" (మత్తయి 22:45). క్రీస్తు "దావీదు కుమారుడు" మాత్రమే కాదు ఆయన అంతకంటె అధికులైయున్నారు. దావీదుకు ప్రభువుగా, దావీదుకు ముందటివాడు మరియు ఆయన దావీదుకు సృష్టికర్తయైయున్నారు. ఈ బహుగుణ భావాన్ని కొన్ని సంవత్సరాల అనంతరం క్రీస్తు ప్రభువు యిలా వ్యక్తపరచారు: "నేను దావీదు వేరు చిగురును, సంతానమును" అని యోహాను సాక్షమిచ్చాడు (ప్రకటన 22:16). మెస్సీయ దావీదు (రాజు) సంతానమని పరిసయ్యులకు తెలుసు; వారు గ్రహించవలసిందేమంటే - ఆయన (దైవము) దేవుని కుమారుడు కూడా.

ప్రభువు వారి ప్రశ్నకు "ఎవడును మారుమాట చెప్పలేక పోయెను" (మత్తయి 22:46). దానికి బదులు చెప్పాలంటే, మెస్సీయను గూర్చిన వారి బోధ సంపూర్ణమయ్యింది కాదని వారు అంగీకరించాలి. మార్కు యిలా దాఖలు చేశాడు: "సామాన్య జనులు ఆయన మాటలు సంతోషముతో వినుచుండిరి" (మార్కు 12:37బి). లేఖనాల గ్రహింపులో మొనగాళ్ళమని తలంచుకునే వారిని యేసు ఓడించడాన్ని చూచి వారు సంతోషించి యుంటారు (యోహాను 7:49తో వారి తత్వాన్ని చూడు).

## వేషధారణ ముట్టడి వేయబడింది

## (మత్తయి 23:1-39; మార్కు 12:38-40; లూకా 20:45-47)

యేసును ఆయన శత్రువులును వాగ్యుద్ధానికి దిగారు. జనులగుంపు అధికమయ్యింది (మార్కు 12:37బి చూడు). క్రీస్తు ఢీకొనడం మనకు ముందు, ఆయన యింకొకటి అడుగవలసి యుంది. అది ఆహ్లాదకరమైయ్యింది కాకపోయినా, అది చేయవలసిన అవసరముంది.[31] ఆయన పెదవుల నుండి కఠినమైన నేరస్థాపన చేయవలసి వచ్చింది. కొన్ని సంవత్సరాలనుండి ఈ తెగవారు ఆయనను బాధిస్తునేయున్నారు. తన విసుగును కోపమును ప్రదర్శించుకొనడం కంటె ఎక్కువైన ఉద్దేశం ప్రభువుకు లేదని మనం భావించకూడదు. అంత గట్టిగా ప్రభువు ఎందుకు పలికారో కొన్ని కారణాలను మనం తలంచవచ్చు:[32]

(1) చెడుగు ప్రదర్శింపబడవలసియుంది. "యెహోవాను ప్రేమించువారలారా, చెడుతనమును అసహ్యించుకొనుడి" అని కీర్తన రచయిత అన్నాడు (కీర్తన. 97:10;

ఆమోసు 5:15 చూడు). గతంలో క్రీస్తు దేవాలాయాన్ని కొరడాతో శుద్ధీకరించారు; యిప్పుడు ఆయన తన మాటలతో చేస్తున్నారు.

(2) పరిసయ్యులచే ప్రభావితులైనవారు నిజంగా వారెలాంటివారో చూడాలి. అందును బట్టి, జనసమూహములను సాధారణంగాను (మత్తయి 23:1) ఆయన శిష్యులను ప్రత్యేకంగాను (మత్తయి 23:1; లూకా 20:45) ఆయన సంబోధించారు.

(3) పరిసయ్యులు మారుమనస్సు పొందవలసియుంది. ఆయన పరిసయ్యులను కూడా సంబోధించారు (మత్తయి 23:13). పరిసయ్యులు తమను గురించి స్పృహను పొంది దిగ్భ్రాంతిని పొందడానికి కావచ్చు.[33] లేఖనాల ప్రకారము, "జ్ఞానముగలవానిని గద్దింపగా అతడు నిన్ను ప్రేమించును" (సామెతలు 9:8బి). ముందుగా, "రాజ్యమునకు దూరములేని పరిసయ్యుల నుండి ప్రభువు ఒకనిని కనుగొన్నాడు" (మార్కు 12:34) యథార్థ హృదయంగల యితరులు సహితం ఉండవచ్చు.

మత్తయి 23లోని "అయ్యో" అనేది మెరిసే కండ్లతో, పొడిచే వ్రేళ్లతో క్రీస్తు పలికినట్టు అనేక మంది రచయితలు చిత్రించారు. కాని ఆయన సందేశంలోని వేదనను నీవు ఫీల్ కాగలవా? "యెరూషలేమా, యెరూషలేమా ..." (37–39 వచనాలు). మత్తయి 23ను ఒకడు యిలా అన్నాడు.

> ... అది కనికరపు విలాపము; దయారసముతోకూడిన ఉచ్చరణ; కఠోరమైన ప్రతిపాదనలలో పొదిగింపని దాని ఉద్దేశాన్ని తత్వాన్ని మనం పోగొట్టుకుంటాం. నిజానికి మొండి పట్టుగల తన శత్రువులకు అది మన రక్షకుని కడపటి విన్నపమైయుంది. వారి దోషాన్ని చిత్రీకరిస్తు, వారు యికనైన మారుమనస్సు పొందుదురను నిరీక్షణతో తప్పించుకొనలేని దండనను సూచించడమైనది.[34]

మత్తయి 23ను తరువాత వివరముగా చదువుదాం, ప్రస్తుతానికి, ఈ ఆధ్యాయంలో నొక్కి పలికింది పరిసయ్యుల వేషధారణ మీద అని గుర్తించుదాం. 23:13–15, 23, 25, 27–29లను చూడు.

ప్రభువు దృష్టిలో, వేషధారణ కంటె గొప్ప పాపాలు కొన్నే. వేషధారులనేది "Hypocrites" అను గ్రీకు పదంలో నుండి వచ్చింది.[35] స్టేజిపై నటించువానికి గ్రీకులు ఈ పదం ఉపయోగించేవారు. తాను కానిది నటన చేయువాడని దీనికి అర్థం వచ్చింది. "నటించు" అనే పదాన్ని గమనించు. ఆయా సందర్భాలలో మన మందరం "చెప్పుతాము కాని వాటిని చేయము" – పొసగనిది దానికదే వేషధారణ కాదు. తనకు తెలిసిన శ్రేష్ఠమైన మార్గములో నడుచుటయందు తప్పిపోయిన వాడు వేషధారికాదు; మనమందరం అలా చేస్తాం (రోమా 3:23). ఆత్మ సంబంధమైన తన స్థితిని గూర్చి యితరులను కావాలని మోసగించేవాడు వేషధారి. వేషధారణతో నిండిన హృదయం నుండి వేషధారి యొక్క జీవిత విధానం పుట్టుకొస్తుంది.

ఇది వాస్తవమైయున్నందున, ఒక వ్యక్తి నిజంగా వేషధారియో లేక అతడు కేవలం తన బలహీనతలకు లోనైనవాడో మనం ఎలా తెలుసుకోగలం? మనం తెలిసికోలేం. కాని ప్రభువు మనుష్యుల ఆంతర్యాన్ని ఎరిగినవాడు గనుక ఆయన తెలిసికోగలరు

(యోహాను 2:25); అందువలన, ఒకని వేషధారియని చెప్ప మనం తెగించకూడదు. నేను ఎరుగగలిగిన ఒకే హృదయం, నా స్వంత హృదయమే (1 కొరింథీ. 2:11). గనుక పరిసయ్యుల "వేషధారణను" గూర్చి మనం చదువుచుండగా, ఈ భాగాన్ని యితరులకు వర్తింప – జేయకుండ చూచుకుందాం. మన హృదయాల్లో ఏదైనా వేషధారణ కన్పిస్తుందేమో యని మనలను మనమే పరీక్షించు కొందాం.

క్రీస్తు పరిసయ్యుల వేషధారణను ఖండిస్తూ వారు "మరి విశేషముగా శిక్ష పొందుదురనెను" (మార్కు 12:40; మత్తయి 23:14) వారిని "నరకపు కుమారులని సూచించారు" (మత్తయి 23:15). ఆ చర్చ అంతంలో, "సర్పములారా, సర్పసంతానమా, నరక శిక్షను మీరేలాగు తప్పించుకొందురు?" అని ఆయన ప్రశ్నించారు (మత్తయి 23:33).[36] పరిసయ్యులు అభ్యంతర పడతారనే అక్కర శిష్యులకు యింకను ఉన్నట్టయితే (మత్తయి 15:12), ప్రభువు పలికిన "అయ్యో"లు వారికి అజీర్తి కలిగించేవే.

మరల, ఆయన మాటల్లోని కాఠిన్యం తన శత్రువులను దండించాలనే ఉద్దేశంతో కనుపరచినవి కాదని మనం గుర్తించాలి. ప్రభువు వారి ముగింపు విలాపము (మత్తయి 23:37–39) "కనికరం చూపాలనే తన యిష్టాన్ని, కోర్కెను బయలుపరచుతుంది."[37]

ప్రభువు వారి చివరి బహిరంగ ప్రసంగం అదే అయ్యుండవచ్చు;[38] "అది తగినదే; అది మరణాన్ని తెచ్చేదని యేసు ఎరిగియుండవచ్చు. ఇకమీదట ఏ కనికరమును ఆయన ఎదురుచూడలేడు."[39] కొట్టబడి "రక్త సిక్తమై" ఆయన శత్రువులు యుద్ధ భూమి నుండి వెళ్లిపోయి ఉండవచ్చుగాని ఆయనను చంపవలెనని యింతకు ముందు ఎన్నడూ లేనంత గట్టి తీర్మానంతో ఉండిపోయారు.

## ముగింపు

క్రీస్తు బహిరంగ పరిచర్య ముగిసింది, కాని ఆ దినం యింకా ముగియ లేదు. మన తరువాత పాఠంలో, సంభవాలతో నిండిన ఆ మంగళవారం గూర్చి చదువుదాం. ఈ పాఠాన్ని ముగించడంలో ఆ సంఘర్షణ దినంలో ప్రభువు "విజేతగాను ఛాంపియన్" గాను నడిచిపోయారని తిరిగి నొక్కి పలుకుతాను.

ప్రశ్నలకు జవాబులివ్వడంలో ప్రభువుకున్న సామర్థ్యం నాకుంటే బాగుండునని అనుకుంటాను[40] – ఏమి చెప్పాలో, ఎలా చెప్పాలో, ఎప్పుడు మృదువుగా ఉండాలో, ఎప్పుడు కఠినంగా ఉండాలో తెలిస్తే బాగుండుననుకుంటాను. నాకు ఆ సామర్థ్యం యిప్పుడు లేదు, ఎన్నడూ ఉండబోదు. ఆయనకు నమ్మకంగా ఉంటే చాలు, అంతంలో నేను కూడా విజయం పొందుతా (ప్రకటన 15:2)!

## నోట్సు

ప్రభువు దినాలలోని సద్దూకయ్యులవలె నేడు, అనేకులు పునరుత్థానం లేదంటారు. పునరుత్థానంపై ప్రసంగం చేయడానికి సద్దూకయ్యుల యుక్తి ప్రశ్నతో పరిచయం

చేయవచ్చు.

ప్రభువారి “గొప్ప” ఆజ్ఞ, “రెండవ” ఆజ్ఞపై ఉపదేశపు అవకాశాలున్నాయి. “సమస్తముతో దేవుని ప్రేమించుట” అనే దాని మీద ప్రసంగించవచ్చు. “*Getting Serious About Love*” అనే నా పుస్తకంలో “ప్రేమ ప్రాధాన్యతలు,” “స్వయం ప్రేమ Vs స్వార్థపరత్వం” “ప్రశ్నకు పెట్టబడిన ప్రేమ” అని మత్తయి 22:34–40 మీద ప్రసంగించవచ్చు.[41] “నీవు దేవుని రాజ్యమునకు దూరముగా లేవు” (మార్కు 12:34) మీద ప్రసంగించవచ్చు. “ క్రీస్తు జీవితం, 7” చూడు.

“ఆయన ఎవరి కుమారుడు” అనే దానిపై క్రీస్తు “దేవత్వం” మీద ప్రసంగించవచ్చు.

> కీర్తన (110) మెస్సీయను దావీదుకు ప్రభువు అని పలికింది, తక్కిన లేఖనాలు ఆయనను దావీదు కుమారుడని అన్నాయి. జయించుచును శ్రమపొందుచును, దైవము అయినా నరుడు, చనిపోతూకూడా జీవించుతూ, తీర్పు తీర్చబడినా తీర్పు తీర్చుచు … ఆయన జీవితంలోను లేఖనాల్లోను బయలు పరచబడిన క్రీస్తు శీలంలో ఒక పక్షం మాత్రమే యూదా మతాధికారులు గ్రహింపగలిగినట్టున్నారు అందుకే వారు తొట్రిల్లారు.[42]

అని McGarvey రాశాడు. నేటికిని అనేకులకు యేసును గూర్చి పాక్షకమును సంపూర్ణమును కాని భావనయే యింకను ఉంది.

మత్తయి 23, దానికి సంబంధించిన రెండు భాగాలు మార్కు లూకాలలో ప్రసంగావకాశాలుగా ఉన్నాయి. “పరిసయ్యుల పులిసిన పిండిని గూర్చి జాగ్రత్త పడుడి” అనే ప్రసంగం ఈ పుస్తకంలో ఉంది. 3వ వచనం ప్రంగాన్ని పరిచయం చేయవచ్చు. “వారు చెప్పుదురు గాని చేయరు” అనే 8వ వచనం పై ప్రసంగం చేయవచ్చు. “మీరందరు సహోదరులు” అనే దాని మీద ప్రసంగించవచ్చు. 24 వచనం “ఒంటెల కొరకు కనిపెట్టుడి”[43] అనే దానిపై ఈ రచనలో చూడు.

---

సూచనలు

[1]గత పాఠంలో చూచినట్లు ఈ సంఘటనలను యిక్కడనుంచి తీర్పు పై ప్రభువు ఉపదేశమువరకు మంగళవారమునకు బదులు బుధవారం జరిగినట్టు తెలుపుతా. [2]ఇది ప్రభువుయొక్క ఆఖరి చర్చయని కొందమంది రచయితలంటారు. నేనైతే ప్రభువు సిలువపై ఎత్తబడడాన్ని ఆఖరిగా ఎంచుతాను. [3]సద్దూకయ్యుల చర్చను గూర్చి “క్రీస్తు జీవితం, 1, 3, 4”ల్లో చూడు. [4]పరిసయ్యుల, సద్దూకయ్యుల మధ్య జరిగే వివాదాన్ని గూర్చి అపొ. 23:6–9లో చూడు. [5]మోషే బంధం ధర్మం అనే కట్టడను వ్రాశాడు, అయితే ఇది ఆచారంలో పూర్వమందు ఉన్నది (ఆది. 38:8). రూతు కథకు ఇదియే మూలం (రూతు 3:1–4:12). [6]“అరుదుగా ఉపయోగింపబడిన చట్టం” (John Franklin Carter, *A Layman's Harmony of the Gospels* [Nashville: Broadman Press, 1961], 260). [7]లేఖనములు – దేవుని శక్తి అనే రెండు అంశాల మీద మనం తెలియని వారమైయుండ కూడదు. [8]మతస్థులు ఈ అర్థం చేసుకొనక, వివాహబంధాలు సమాధి లేకుండ ఉంటాయనని అంటారు. [9]ఈ జీవిత కాలములో మనము ప్రేమించిన కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా ప్రేమించమని అర్థం కాదు.

[10]J.W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or a Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 602. [11]ప్రజలతో చదువునప్పుడు వారంగీకరించే అధికారమునుండి ప్రారంభించాలి. [12]Ibid. [13]“క్రీస్తు జీవితం, 4”లో సిలాజిజం గూర్చిన చర్చను చూడు.

[14]తన పాయింటు కొరకు ప్రభువు ఒక పదం యొక్క క్రియాకాలాన్ని నొక్కి పలికారు. [15]మార్కు అతన్ని శాస్త్రి యని పిలిచాడు (మార్కు 12:28). [16]వీరిని గూర్చిన చర్చకు "ఆహా, ఏలాటి దినము!" అనే పాఠమును చూడు. [17]ఈ వర్ణనను మత్తయి 22:34, 41లతో పోల్చుము. [18]H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1963), 193. [19]ఆ సంభవాన్ని గూర్చిన వివరాలకు "క్రీస్తు జీవితం, 4"లో చూడు. [20]ఈ ప్రశ్న ముందుగా చర్చించబడినట్టు పరిసయ్యులకు తెలియకపోవచ్చు.

[21]మార్కు 12:29, 30ల పై వివరణకు "సమస్తముతో దేవుని ప్రేమించుట" అనే పాఠాన్ని చూడు. [22]"రెండవ" ఆజ్ఞను గూర్చి అతడు ప్రభువును అడగలేదు. అయినా ఆయన దాన్ని ప్రస్తావించారు. [23]"రెండవ ఆజ్ఞను" గూర్చి క్రొత్తనిబంధన లేఖకులు ఆలాటి రీజనింగ్‌నే ఉపయోగించారు (రోమా. 13:8–10; గలతీ. 5:14; యాకోబు 2:8లను చూడు). [24]ధర్మశాస్త్రోపదేశకుడు పరిసయ్యుడని మత్తయి సూచించాడు (మత్తయి 22:34, 35) అతని ప్రశ్న తనంతట తానే వచ్చినట్టును, యథార్థమైనదైనట్టును మార్కు సూచించాడు. [25]అతని ప్రత్యుత్తరం తన తోటి పరిసయ్యుల మధ్య అలజడి రేపియుండవచ్చు. [26]మత్తయిలో ప్రశ్న పరిసయ్యులకు వేసినట్టుంది. మార్కు వినేవారందరికి ప్రశ్నవేసినట్టుంది. లూకాలో తన్ను ప్రశ్నిస్తున్నవారిని ఆయన ప్రశ్నిస్తున్నట్టుంది – సమస్య లేదు. [27]మెస్సీయ షరత్తులను యేసు నెరవేర్చారు (మత్తయి 1:1; రోమా. 1:3). సువార్త రచనలలో ఆయన "దావీదు కుమారు"డనబడ్డారు (మత్తయి 12:23; 15:22; 20:30; 21:9, 15లను చూడు). [28]దావీదు కీర్తన 110ని దైవావేశంతో వ్రాసినట్టు ప్రభువు స్థిరపరచారు. [29]Carter, 263, ఈ భాగాన్ని పేతురు ఒకసారి కోట్ చేశాడు (అపొ. 2:34, 35) హెబ్రీ గ్రంథ రచయితచే యిది కోట్ చేయబడింది (హెబ్రీ. 1:13; 5:6; 7:17, 21). [30]కీర్తనలు 110:1లో ప్రారంభంలో ఉన్న **"ప్రభువు"** అనే పదం దేవుని పరిశుద్ధ నామమును సూచించేదిగా ఉంది. హెబ్రీ మూల ప్రతిలో "YHWH" అనే అక్షరాలతో తెలియచేయబడింది. యూదులు ఈ నామమును ఉచ్చరించుటకు భయపడుదురు. కాలక్రమములో ఈ ఉచ్చరణ "యెహోవా" అని చేయబడింది. కొన్ని తర్జుమాలల్లో ఎలా ఉచ్చరింపాలో తెలియనందున "ప్రభువు" అనే వాడబడింది.

[31]ప్రతి సువార్తికుడు అప్పుడప్పుడు ఖండింపబడుటను ఎదుర్కొంటారు (2 తిమోతి. 4:1–5). [32]సాధ్యమైన నాల్గవ కారణాన్ని "పరిసయ్యుల పులిసిన పిండిని గూర్చి జాగ్రత్త పడుడి" అనే పాఠములో చర్చించాను. [33]ప్రతివారిని ఇదే కోణములో సందర్శించలేం. కొందరికి సూటియైన సందేశం కావాలి. [34]David Smith, *Our Lord's Earthly Life* (New York: G. H. Doran, 1926), 353; quoted in H. I. Hester, *The Heart of the New Testament* (Liberty, Mo.: Quality Press, 1963), 194. [35]Hupokrites – సంయుక్త పదం hup క్రింద, చేత "Krites" తీర్పు. [36]మత్తయి 3:7; 12:34; లూకా 3:7లతో ఈ భాగాన్ని పోల్చి చూడు. [37]Carter, 265. [38]సూచన 2ను రివ్యూ చేయి. [39]B.S. Dean "బైబిలు చరిత్ర యొక్క సంక్షిప్త వర్ణన" అనే పుస్తకమును చూడు. [40]యేసు ఉన్న స్థితిలో కొన్నిసార్లు నేను కూడ ఉంటాను: సందేహవాదులతో చుట్టబడి. ఒకడు ఒక ప్రశ్నను వేయవచ్చు, ఆ ప్రశ్నకు జవాబిచ్చే అంతలో మరొక ప్రశ్నను యింకొకరు వేయవచ్చు. విజేతనో, ఛాంపియన్‌నో అనే భావిస్తు అలాంటి సన్నివేశంలో నుండి బయటపడతాను.

[41]David Roper, *Getting Serious About Love* (Searcy, Ark.: Resource Publications, 1992), 81-130. [42]McGarvey and Pendleton, 605. [43]David Roper, *The Day Christ Came (Again) and Other Sermons* (Dallas: Christian Publishing Co., n.d.), 161-74.